***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 8 అక్టోబరు, 2018.**

## మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

మున్సిపల్ కార్మికులు 279జీవో రద్దు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్ కోసం, కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ఇంజనీరింగ్, మలేరియా కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ జీతాలు చెల్లించాలని కోరుతూ గత ఐదు రోజులుగా చేస్తున్న సమ్మె పరిష్కారానికి ప్రభుత్వం తక్షణం పూనుకోవాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా ప్రజారోగ్యం, పౌర సేవలను దృష్టిలో పెట్టుకొని పరిష్కారానికి తగు చర్యలను తీసుకోవాలని కోరుతున్నాము. న్యాయసమ్మతమైన సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమ్మెకు వామపక్షాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల జీవితాలను బడా కాంట్రాక్టర్లకు తాకట్టు పెట్టే 279 జీవోను రద్దు చేయమని మూడు సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు రాష్ట్రస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తున్నారు. కార్మికుల ఆవేదన, ఆక్రందన అర్థం చేసుకోకుండా బలవంతంగా 279 జీవోను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాగించిన బెదిరింపుల మూలంగా గత రెండు సంవత్సరాల్లో నలుగురు మున్సిపల్ కార్మికులు చనిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా పనిలో నుండి తొలగిస్తామని, అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరించడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి అప్రజాస్వామిక చర్యలను మానుకోవాలి.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి నిధులు లేవని సాకులు చెబుతున్న పాలకులు కాంట్రాక్టర్లకు ఇచ్చే కమిషన్‌ను ఐదు నుండి పది శాతానికి పెంచి ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలకు లాభాలు, పట్టణ ప్రజానీకం మీద మోయలేని భారాలు పడుతున్నాయి. ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం నిలిపి వేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులపై కక్షసాధింపు చర్యలు మానుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపి మున్సిపల్ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలి. చనిపోయిన కార్మికులను ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాము. మున్సిపల్ కార్మికుల సమ్మెను ఆపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతున్నాము.

| | | |
|---|---|---|
| **(పెనుమల్లి మధు)**<br>సిపిఐ (యం) | **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |